క్లుప్తంగా

మంత్రి పరామర్శ



వెంకటనర్సింహారెడ్డిని పరామర్శిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

జగదేవ్‌పూర్(గజ్వేల్): జగదేవ్‌పూర్‌కు చెందిన ఐఏఎస్ వెంకటనర్సింహారెడ్డి తల్లి ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబాన్ని ఆదివారం మంత్రి జగదీశ్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన వెంట ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు శశిధర్‌శర్మ, మండలాధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బాలనారాయణ, జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ బాలేశంగౌడ్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఏక్బాల్ తదితరులు ఉన్నారు.

నీటి సమస్యకు చెక్



భూమిపూజ చేస్తున్న దృశ్యం

నంగునూరు(సిద్దిపేట): మంత్రి హరీశ్‌రావు సహకారంతో బీసీ కాలనీలో మంచినీటి ట్యాంక్ మంజూరైందని ఏఎంసీ చైర్మన్ రాగుల సారయ్య అన్నారు. ఆదివారం పాలమాకులలోని బీసీ కాలనీలో మంచినీటి ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డి, సోమిరెడ్డి, రమేశ్‌గౌడ్, సర్పంచ్ కుమారస్వామి, ఓజాలు, పరమేశ్వర్, అయిలయ్య, వెంకట్, నరేశ్, రాములు, రవి, లక్ష్మణ్, కొమురయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

తొగుట(దుబ్బాక): గ్రామీణ ప్రాంత యువకులు క్రీడల్లో రాణించాలని బీజేవైఎం మాజీ జిల్లా అధ్యక్షుడు భూరెడ్డి విభీషన్‌రెడ్డి సూచించారు. మండలంలోని కాన్గల్ గ్రామంలో యువకులకు క్రికెట్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో నైపుణ్యతను పెంచుకొని జాతీయ స్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు చంద్రశేఖర్‌గౌడ్, కల్యాన్‌దాస్, స్వామి, కిట్టు, కిషన్, బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

గజ్వేల్‌రూరల్: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని అహ్మదీపూర్‌లో 'గడా' నుంచి మంజూరైన రూ.15లక్షల నిధులతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులను ఆదివారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ ఆనందం, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రమేశ్‌గౌడ్, గ్రామ అధ్యక్షుడు నిజామొద్దీన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠోత్సవాలు



బోనాల ఊరేగింపులో మహిళలు

నంగునూరు(సిద్దిపేట): తిమ్మాయిపల్లిలో ఆదివారం బొడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు పోచమ్మ, పెద్దమ్మ ఆలయాల్లో గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి నైవేద్యం సమర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఇసుక అక్రమ రవాణాపై సమావేశం

బెజ్జంకి(సిద్దిపేట): ఇసుక అక్రమ రవాణా కోసం గాగిల్లాపూర్‌లో కొందరు ట్రాక్టర్ యజమానులు ఆదివారం సమావేశమయ్యారు. అధికారులకు డబ్బులు ఇవ్వాలని చర్చించిన ఆడియో వైరల్‌గా మారింది.100 నంబర్‌కు గ్రామస్తులు ఎక్కువగా ఫోన్ చేస్తున్నారని, అయినా అధికారులు మనకు సహకరిస్తున్నారంటూ మాట్లాడారు. బెజ్జంకిలో అందరూ ఒకే ధరకు ఇసుక విక్రయించాలని నిర్ణయానికి వచ్చినట్లు ఆడియోలో ఉంది.

సవరణ

7వ పేజీలో 'కుక్కలు..కోతులు..దోమలు' శీర్షికన 26వ తేదీన ప్రచురితమైన వార్తలో పలు చోట్ల మున్సిపల్ చైర్మన్ అని ప్రచురితమైంది. మున్సిపల్ కమిషనర్‌గా గమనించగలరు.

పశువైద్యం.. అందేదెలా?

భవన నిర్మాణం అసంపూర్తిగా..



అసంపూర్తిగా పశువైద్యశాల భవనం

మిరుదొడ్డి(దుబ్బాక): ప్రజావసరాలను తీర్చాల్సిన పాలకులకు పశువైద్య భవన నిర్మాణంపై పట్టింపు లేదు. నిర్మాణం పూర్తి చేయాల్సిన కాంట్రాక్టర్ల జాడ అసలే లేదు. పర్యవేక్షించాల్సిన అధికారుల ఊసేలేదు. దీంతో అత్యాధునిక వసతులతో నిర్మించాల్సిన పశువైద్యశాల నిర్మాణం ఏడు సంవత్సరాలు దాటినా ఇంకా అసంపూర్తిగానే దర్శనమిస్తోంది.

- 2016లో మండల కేంద్రమైన మిరుదొడ్డిలో రూ.25లక్షల నిధులతో నిర్మించ తలపెట్టిన పశువైద్యశాల స్లాబు లెవల్లో ఆగిపోయింది.
- ఏళ్ల తరబడి నిర్మాణం పూర్తికాకపోవడంతో పశువులకు అందాల్సిన వైద్యం అందని ద్రాక్షగా మారిపోయిందని రైతులు, పశువుల కాపర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
- పశువులకు వైద్యం అందక అష్టకష్టాలు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
- అటు పాలకులు, ఇటు అధికారులు మారినా పశువైద్యశాల నిర్మాణానికి మోక్షం లభించడం లేదని మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.
- ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు తక్షణమే స్పందించి ఏళ్ల తరబడి ఆగిపోయిన పశువైద్యశాలను పూర్తిచేసి జీవాలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు వరం



చెక్కులను అందజేస్తున్న ఎంపీపీ కృష్ణారెడ్డి

మద్దూరు(హుస్నాబాద్): సీఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు వరంలాంటిదని ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గాగ్గిళ్లాపూర్ గ్రామానికి చెందిన సూర్న కనకయ్య, మర్మాముల గ్రామానికి చెందిన దొబ్బల శారదలకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల ఆరోగ్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ భరోసా కల్పిస్తుందన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సహకారంతో చెక్కులు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమలతమల్లేశం, మద్దూరు మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మేక సంతోష్‌కుమార్, గాగ్గిళ్లాపూర్ సర్పంచ్ బొల్లు కృష్ణవేణిచంద్రమౌళి, బీఆర్ఎస్ నాయకులు బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

చేర్యాల(సిద్దిపేట): మండలంలోని ముస్త్యాల గ్రామానికి చెందిన కడమంచి బుచ్చమ్మకు రూ.27వేల విలువ గల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పెడతల ఎల్లారెడ్డి అందించారు.

షాపింగ్‌మాల్‌లో అనసూయ సందడి



పట్టుచీరల విభాగాన్ని ప్రారంభిస్తున్న యాంకర్ అనసూయ

సిరిసిల్లఅర్బన్: టీవీ యాంకర్ అనసూయ సిరిసిల్లలో ఆదివారం సందడి చేశారు. జిల్లా కేంద్రంలో విశాల షాపింగ్‌మాల్‌లో పట్టుచీరలు, సంప్రదాయ దుస్తుల విభాగాన్ని ప్రారంభించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మాల్‌లో తిరుగుతూ పట్టుచీరలను పరిశీలించి మాట్లాడారు. మాల్‌లో సరికొత్త వెరైటీలతో పట్టుచీరలు, దుస్తులు అందుబాటులో ఉన్నాయన్నారు. అనసూయ వచ్చినట్లు తెలుసుకున్న అభిమానులు, ప్రజలు షాపింగ్‌మాల్‌కు భారీగా తరలివచ్చారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, వైస్‌చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్లు నీరజ, అరుణ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, విశాల షాపింగ్ యజమానులు వేముల శ్రీనివాస్, విష్ణు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి సాయం



నగదు అందజేస్తున్న కార్మికులు

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని రామంచ గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు పిట్ల రంగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న భవన నిర్మాణ రంగ కార్మికులు ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. రంగయ్య మృతి కార్మిక రంగానికి తీరని లోటని సంఘం మండల అధ్యక్షుడు చెరుకు నారాయణ అన్నారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

బీసీలు ఐక్యంగా హక్కులను సాధించుకోవాలి



మాట్లాడుతున్న బీసీ సంఘం నాయకులు

హుస్నాబాద్: బీసీలు ఐక్యంగా ఉంటూ తమ హక్కులను సాధించుకోవాలని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్‌గౌడ్ కోరారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. బీసీ సామాజిక వర్గానికి సంబంధించి బీసీ స్టడీ సర్కిల్, బీసీ భవన్, బీసీ సంక్షేమ ఫంక్షన్ హాల్ కోసం రెండు కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని ఇటీవల బీసీ ఉపకులాల సంఘాల అధ్యక్షులతో కలిసి ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ను కోరామన్నారు. వీటిని సాధించుకునేందుకు అన్ని పార్టీల నాయకులు కలిసి రావాలన్నారు. బీసీ సామాజిక వర్గానికి న్యాయం జరగాలంటే బీసీలంతా ఐక్యంగా ఉండాలన్నారు. ఎన్నికల్లో, ఉద్యోగాల్లో, విద్యలో బీసీ రిజర్వేషన్లు ఉపయోగించుకుంటామని తెలిపారు. జనాభా ప్రాతిపదికన 50శాతం రిజర్వేషన్లు చెందాల్సి ఉన్నా 27శాతం రిజర్వేషన్లతో పోరాటం చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో సంఘం మండల అధ్యక్షుడు వెల్దండి సంతోష్, నాయకులు రాంప్రసాద్, అనంతస్వామి, రాజేందర్ తదితరులు ఉన్నారు.

కార్మికుల సంక్షేమానికి నిరంతర పోరాటం



మాట్లాడుతున్న మల్లికార్జున్

గజ్వేల్‌రూరల్: కార్మికుల సంక్షేమానికి పరిశ్రమల యాజమాన్యాలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తున్నట్లు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లికార్జున్ పిలుపునిచ్చారు. ఆర్‌బీఎల్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో గజ్వేల్‌లో ఆదివారం జరిగిన జనరల్‌బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులను మభ్యపెడుతూ చేసే ఇతర సంఘాలను నమ్మొద్దని, మార్చి 2న నిర్వహించే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య, ఆర్‌బీఎల్ వర్కింగ్ ప్రెసిడెంట్ భిక్షపతి, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, బండ్లస్వామి, చంద్రశేఖర్‌రెడ్డి, నర్సింలు, కుత్బుద్దీన్, రంగారెడ్డి, మల్లయ్య, వెంకట్రావ్, కృష్ణ, శివయ్య, రవికుమార్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శంగా పురుషుల పొదుపు సంఘం

హుస్నాబాద్‌రూరల్: మహిళలతో పోటీపడి పురుషులు పొదుపు చేస్తూ గ్రామ ఆర్థిక అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. హుస్నాబాద్ మండలం గాంధీనగర్ పురుషుల పొదుపు సంఘం 9వ వార్షిక మహాసభ ఆదివారం జరిగింది. 2014లో 60 మందితో ప్రారంభమైన పొదుపు సంఘం నేడు 285 మందికి చేరింది. సమితి అధ్యక్షుడు రంగు తిరుపతి మాట్లాడుతూ.. పురుషులు నిత్యం కూలీ పనులు చేసుకొని జీవనం సాగించిన నెల నెల రూ.100లు పొదుపు చేయడంతో వారి కుటుంబ అవసరాలకు తక్కువ వడ్డీకి ఎలాంటి తాకట్టు లేకుండా రుణం తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. స్వయం ఉపాధి కోసం, వ్యవసాయ పెట్టుబడులు, పిల్లల చదువులకు రుణం తీసుకునే వెసులుబాటు మన గ్రామంలోనే ఉంటుందన్నారు. అనంతరం నూతన పాలకవర్గం ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షుడిగా కొడముంజ రవీందర్, ఉపాధ్యక్షుడిగా సుంకె రాజులు ఎన్నికయ్యారు. సమావేశంలో రాజ్‌కుమార్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన చాలీసా యాగం



యాగం నిర్వహిస్తున్న భక్తులు

దుబ్బాక: దౌల్తాబాద్ మండలం మాచిన్‌పల్లి–సీతారాంపల్లిలోని అభయాంజనేయ దేవస్థానంలో గత సంవత్సరం నుంచి నిర్వహిస్తున్న హనుమాన్ చాలీసా యాగం ఆదివారంతో ముగిసినట్లు సీతారాం హనుమాన్ దేవస్థానం ఆలయ చారిటబుల్ ట్రస్ట్ ఆలయ కమిటీ చైర్మన్ మోటాడు గిరీశ్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోక కల్యాణార్థం 365 రోజుల పాటు యాగం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమాచార్య, గజ్వేల్ అడ్వకేట్ అరవింద్, గోవింద్‌రెడ్డి పద్మ దంపతులు పాల్గొన్నారు.

పేదింటి మహిళకు చేయూత

నంగునూరు(సిద్దిపేట): గ్రామాలు తిరుగుతూ పూసలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న నిరుపేద మహిళ కుటుంబానికి చక్రధర్‌గౌడ్ ఆదివారం రూ.50వేలు, పట్టుచీర అందజేశారు. నంగునూరుకు చెందిన మద్దెబోయిన నర్సవ్వ కూతురు రాజేశ్వరి వివాహం ఆదివారం జరగడంతో విషయం తెలుసుకున్న చక్రధర్‌గౌడ్ ఆర్థికసాయం అందజేశారు.

గెలుపోటములు సహజం



విజేతలతో జెడ్పీటీసీ కొండల్‌రెడ్డి

మద్దూరు(హుస్నాబాద్): క్రీడల్లో గెలుపోటములు సహజమని జెడ్పీటీసీ గిరి కొండల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మద్దూరు క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ ముగింపు కార్యక్రమాని ఆయన ముఖ్య అతిథిగా హాజరై మొదటి బహుమతి గెలుచుకున్న రఘునాథ్‌పల్లి జట్టుకు రూ.20వేలు, రెండో బహుమతి గెలించిన మద్దూరు జట్టుకు రూ.10వేలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కంఠరెడ్డి జనార్దన్‌రెడ్డి, ఎంపీటీసీ బొప్పె కనకమ్మ నాగయ్య, బెక్కల్ సర్పంచ్ కూకట్ల బాల్‌రాజు యాదవ్, నిర్వాహకులు బూరుగు రాజు, సురేశ్, నీరటి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రతిపక్షాలపై అసత్య ప్రచారాలు సరికాదు'

అక్కన్నపేట(హుస్నాబాద్): గౌరవెల్లి, గూడాటిపల్లి ప్రాజెక్టులను పూర్తి చేయాలని, నిర్వాసితుల సమస్యలను పరిష్కరించి ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలని అడిగే ప్రతిపక్షాలపై బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారం ఎందుకు చేస్తున్నారని వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ కో–ఆర్డినేటర్ అయిలేని మల్లికార్జున్‌రెడ్డి ప్రశ్నించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. భూనిర్వాసితుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరితే పట్టించుకోడం లేదని, పైగా పోలీసులతో కొట్టించి కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. మరోపక్క భూనిర్వాసితులు త్యాగధనులు అని సానుభూతి కోసం ప్రచారం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలపై విమర్శలు మానుకొని ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసి నిర్వాసితుల న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించాలన్నారు. లేకుంటే రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీకి హుస్నాబాద్ ప్రాంత ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

పీఎం ఆవాస్ యోజన సర్వే

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా బీఎల్‌సీ (బెనిఫిషియరీ లెడ్ కన్‌స్ట్రక్షన్) లబ్ధిదారుల ఎంపికలో భాగంగా ఆదివారం పట్టణంలో మున్సిపల్ అధికారులు ప్రత్యేక సర్వే నిర్వహించారు. పట్టణంలోని 2, 3, 11, 16, 31, 32, 34, 36, 37 వార్డుల్లో పర్యటించారు. సర్వే రిపోర్ట్‌ను ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దుబ్బాక అభివృద్ధికి కృషి చేస్తా

ఎమ్మెల్యే రఘునందన్‌రావు



మాట్లాడుతున్న రఘునందన్‌రావు

తొగుట(దుబ్బాక): దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. మండలంలోని లింగాపూర్ గ్రామంలో ప్రజా గోస–బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా కార్నర్ సమావేశంలో ఆదివారం ఆయన మాట్లాడారు. మండలంలోని రోడ్ల మరమ్మతుకు ప్రభుత్వంతో పోరాడి నిధులు మంజూరు చేయించామన్నారు. తాను అసెంబ్లీ సమావేశాల్లో సమస్యను లేవనెత్తితే ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ నాయకులు తాము మంజూరు చేసినట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గు చేటన్నారు. మండలంలో బీటీరోడ్ల మరమ్మతులు కొనసాగుతున్నాయని చెప్పారు. గజ్వేల్ నుంచి మల్లన్నసాగర్ వరకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వంతో పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. ఇన్నాళ్ల నుంచి గుర్తుకురాని కుల సంఘాలు నేడు ఎందుకు గుర్తుకొచ్చాయని ఎంపీ ప్రభాకర్‌రెడ్డిని నిలదీశారు. మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేయలేమని గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో తుక్కాపూర్ సర్పంచ్, బీజేపీ మండల అధ్యక్షుడు చంద్రం, శక్తి కేంద్రాల ఇన్‌చార్జి మన్నె శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా మాజీ అధ్యక్షుడు విభీషన్‌రెడ్డి, గుడికందుల ఉపసర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు, ఆయా గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

దుబ్బాకటౌన్: తెలంగాణలో అధికారంలోకి రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. ఆదివారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్‌లో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనపై ప్రజలు విసుగు చెందారని వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో భారీ మెజార్టీతో కాషాయ జెండాను ఎగురవేద్దామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు అంబటి బాలేష్‌గౌడ్, కొండె ఎల్లారెడ్డి, తిరుమల్‌రెడ్డి, సుంకోజి ప్రవీణ్, మచ్చ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. మాజీ సర్పంచ్‌తో పాటు పలువురు బీజేపీలో చేరిక చెల్లాపూర్ మాజీ సర్పంచ్ దేవవ్రత్‌తో పాటు పలువురు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ



పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

హుస్నాబాద్‌రూరల్: పల్లెల అభివృద్ధికే గిరిజన తండాలను, శివారు పల్లెలను ప్రత్యేక పంచాయతీలుగా సీఎం కేసీఆర్ ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ అన్నారు. ఆదివారం వంగరామయ్యపల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ మాట్లాడుతూ.. పంచాయతీల అభివృద్ధికి నిధులు విడుదల చేస్తూనే కొత్త పంచాయతీల భవనాల నిర్మాణాలకు రూ.25లక్షలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఒక్కప్పుడు గిరిజన తండాలు, శివారుపల్లెలో అభివృద్ధి పనులు లేక వెనుకబడిపోయాయని, ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పడిన తర్వాత పల్లె పల్లెకు మౌలిక వసతులతో పాటు అభివృద్ధిలో ఆదర్శంగా నిలబడుతున్నాయని చెప్పారు. పల్లెలు అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి బాటన పయనిస్తుందన్నారు. అధునాతన వసతులతో నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తుందని, సర్పంచ్‌లు ముందుండి అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తే ఎక్కువ రోజులు ఉపయోగంలో ఉంటాయన్నారు. గిరిజన తండాలకు సైతం తారు రోడ్లకు నిధులు మంజూరవుతాయని కనివిని ఎరగని రీతిన తండాలు అభివృద్ధి జరుగుతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లకావత్ మానస, మార్కెట్ కమిటీ చైర్మన్ రజినితిరుపతిరెడ్డి, సర్పంచ్ విజయలక్ష్మి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

త్రీఫేజ్ కరెంట్ ఇవ్వాలి

చిన్నకోడూరు(సిద్దిపేట): వ్యవసాయానికి 24 గంటలు త్రీఫేజ్ కరెంట్ ఇస్తామన్న సీఎం కేసీఆర్ హామీ ఏమైందని వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎదుల్ల నర్సింహ్మారెడ్డి ప్రశ్నించారు. ఆదివారం చిన్నకోడూరులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశానికి అన్నం పెడుతున్నది తెలంగాణనే అని మంత్రులు, అధికారులు ప్రకటనలు చేస్తూ మరోపక్క ఆటోమెటిక్ స్టార్టర్లు తొలగిస్తామనడం సరైనది కాదన్నారు. ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించడానికి అధికారులు వస్తే రైతులకు మద్దతుగా అడ్డుకుంటామన్నారు. స్టార్టర్ల ప్రకటనను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్భాటంగా ప్రాజెక్టుల నిర్మాణం చేసినా, చెరువులు, కుంటల్లో నీళ్లు లేవన్నారు. కాల్వలు తవ్వి గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో నీళ్లు నింపాలన్నారు. సమావేశంలో నాయకులు తిరుపతిరెడ్డి, చిరు తదితరులు ఉన్నారు.

కొమురవ్వ సేవలు మరువలేనివి

సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్



కొమురవ్వ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

అక్కన్నపేట(హుస్నాబాద్): స్వాతంత్య్ర సమరయోధుడు, గౌరవెల్లి మాజీ సర్పంచ్ గంభీరపు రామయ్య సతీమణి గంభీరపు కొమురవ్వ మరణం సీపీఐకి తీరని లోటు అని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. ఆదివారం ఆమె గౌరవెల్లిలో మరణించగా ఆమె భౌతికాయనికి ఎర్రజెండా కప్పి పార్టీ నాయకులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో భర్తకు తోడుగా ఉంటూ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. అదే విధంగా కుమారులను సైతం భర్త అడుగు జాడల్లో నడిచే విధంగా కమ్యూనిస్ట్ పార్టీకి అంకితం అయ్యేలా వారిని ప్రోత్సహించిందని గుర్తుచేశారు. ఆమె ఆశయ సాధనకు పోరాటలు నిర్వహిస్తామన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కొమ్ముల భాస్కర్, యెడల వనేశ్, సృజన్‌కుమార్, మంద శ్రీనివాస్, జేరిపోతుల జనార్దన్, తిరుపతి తదితరులు ఉన్నారు.



మద్దూరు(హుస్నాబాద్): ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

అ'పూర్వ' సమ్మేళనం

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని రేబర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2001–02 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఒకచోట కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని మురిసిపోయారు. అనంతరం వారికి చదువు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించారు.

నంగునూరు(సిద్దిపేట): నంగునూరు ఉన్నత పాఠశాలలో 1994–95 విద్యా సంవత్సరం పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చిన్ననాటి స్నేహితులు ఒకే చోట కలుసుకోవడంతో స్కూల్ ప్రాంగణం ఆనందంతో వెల్లివిరిసింది. ఈ సందర్భంగా గురువులు నర్సింహాస్వామి, జయపాల్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, నర్సింహారెడ్డి, రామచంద్రారెడ్డిలను శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు.

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన 1998–99 పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం బెజ్జంకిలోని సత్యార్జున ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా జరుపుకున్నారు. కుటుంబ సమేతంగా పాల్గొన్న విద్యార్థులు ఉపాధ్యాయులు శేషగిరిరావు, శ్రీనివాసాచారి, వెంకటేశ్వర్లు, భద్రయ్యలు, అటెండర్ యాదగిరిలను సన్మానించారు.



బెజ్జంకి ఉన్నత పాఠశాలలో..



నంగునూరు ఉన్నత పాఠశాలలో..